# ఎటుపోతోందీ దేశం?

– పెయ్యేటి శ్రీదేవి

''అమ్మా! దరమతల్లీ, కాసింత అన్నం పెట్టమ్మా. నాల్రోలు నించి తిండి నేదు అమ్మా! కాసింత...''

''అమ్మా! అక్కా! అయ్యా! అన్నా! ఈ నరసాపురం పట్టణ మూడవ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేయుచున్న యువకుడు, మంచివాడు, మన వాడు అయిన శ్రీ డబ్బారేకుల సుబ్బారాయుడు గారికే మీ పవిత్రమైన ఓటు ముద్రను 'ఊసరవిల్లి' గుర్తుపై వేసి గెలిపించ ప్రార్థన...''

''సండే అనను రో... మండే అనను రో ఎన్నడు నీదానరా...'' ''వానా వానా వెల్లువాయె కొండాకోనా తుళ్ళిపోయే...''

''అమ్మా! నీకు పున్నెముంటాది కాసింత అన్నం పెట్టమ్మా...''

''అమ్మా! అక్కా! అయ్యా! అన్నా! నర్సాపురం పట్టణ మూడవ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేయుచున్న మంచివాడు... మనవాడు...''

''చిన్నాదానా ఓసి చిన్నాదానా... ఆశ పెట్టేసి పోమాకె చిన్నదానా...''

''రోజ్.. రోజ్... రోజ్ రోజాపువ్వా... రోజా.. రోజా... పూస్తూవున్న పువ్వే నువ్వా...''

''అమ్మా! కాసెంత అన్నం పెట్టమ్మా...''

ఓ గుమ్మం దగ్గర ఓ ముసలివాడు అన్నం పెట్టమని క్షుద్బాధతో అడుక్కుంటున్నాడు. ఓపక్కనించి మున్సిపల్ ఎన్నికల హడావిడి. ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులు అమ్మా! ఓటు మాకే వేయండని అడుక్కుం... కాదు... కాదు అడుగుతున్నారు. మధ్య మధ్యలో పసిబిడ్డ నిద్ర నిండి ఉలిక్కిపడి లేచేలా వినబడే ప్రళయ భీకర గర్జనల్లాంటి పాటలు... అంతా గందరగోళంగా వుంది.

ఈ ధ్వని కాలుష్యంతో పిచ్చెక్కిపోతున్నా, అంతగోలలోనూ ఆ ముష్టివాడు ఆకలితో వేసే కేకలు పిల్లలకి పాఠాలు చెబుతున్న రామ్మూర్తి మాష్టారి గుండెల్ని సూటిగా తాకాయి.

జాలితో కూడుకున్న బాధతో లోపలికి కేకేశారు.

''ఏమర్రా! ఆ ముష్టివాడు పాపం ఇందాకట్నించి అరుస్తున్నాడు. కాస్త అన్నం వుంటే వేయండి. లేకపోతే వెళ్ళమనన్నా చెప్పండి. అంతసేపు ఎందుకు నుంచోపెడతారు? ఏదో వేస్తారనే ఆశతోనేకదా అంతసేపు నుంచున్నాడు.''

''లేదు నాన్నా! ఒకపక్క ఎన్నికలు, పాటల గొడవలో వినిపించలేదు.'' అంటూ మాష్టారమ్మాయి సుగుణ లోపల్నించి ఓ పళ్ళెంలో అన్నం, గిన్నెతో పులుసు తెచ్చి ఆ ముష్టివాని పాత సీమండి గిన్నెలో వేసింది.

''శానమ్మా! ఈ పూటకేగాదు రెండు పూటలకీ సరిపడా పెట్టినావు తల్లీ. సల్లగా నూరేళ్ళూ వర్ధిల్లమ్మా.'' అంటూ ఓపక్కన కూచుని ఆత్రంగా కొంత అన్నంతిని మిగిలింది సంచిలో పెట్టుకున్నాడు. సుగుణ పోసిన మంచినీళ్ళు తాగి ''సల్లగా నూరేళ్ళు వర్ధిల్లమ్మా'' అంటూ మరోసారి దీవించాడు. అన్నం తిన్నాక అతని కళ్ళల్లో తృప్తి కనిపించింది సుగుణకి. పాపం ఎన్నాళ్ళనించీ ఆకలితో బాధపడుతున్నాడోనని బాధపడింది.

''తాతా! నీకెవరూ లేరా? ఈ వయసులో ఓపిక లేనప్పుడు ఇంట్లో వుండచ్చుగా'' అడిగింది సుగుణ.

''లేకేం అమ్మా! కొడుకుండాడు. కోడలుండాది. మనవడుండాడు. మా ఇంటిది ఈమధ్యనే సచ్చిపోనాది. ఇద్దరం కూలిపని చేసొత్తావుంటే లారీ గుద్దేసినాది. ఆ ఎదవలారీ సచ్చినోళ్ళు పొగరుబోతోళ్ళు, తాగుబోతోళ్ళు గదమ్మా. ఓపక్క మడిసి పేణాలు పోతావుంటే చూసి కూడా వెంటనే పారిపోనాడు. నేనెన్ని తిట్టుకుంటే ఏం లాభం? పేదోడి కోపం పెదవికి సేటని... డబ్బున్నోళ్ళదే రాజ్యం. ఆళ్ళేసెడుపని సేసినా డబ్బుతో కప్పెట్టేత్తారు. ఆ బగమంతుడు నాపేణాలు తీసికెళ్ళినా బాగుండేది. ఇక అదిపోనాక బతుకే బారమైపోనాది. నానింకా కూలిపన్లు చేసుకు బతుకుదామన్నా ఎవుడూ పిలడం మానేసినారు వయసైపోనాదని. కొడుకు ఒటేల్లో సరవర్‌గా సేత్తాడు. తెచ్చిన డబ్బంతా ఆడి సారా తాగుడుకే సరిపోదు. కోడలు ఆస్పటాల్లో పని చేత్తది. ఇప్పుడు అయేటో యంతరాలు వచ్చినయికదమ్మా. ఆ యంతరాల పరిచ్చలో మొదటి రెండు కానుపులు ఆడపిల్లలని తెలిసి పుట్టకుండానే చంపించేసింది. ఇక ఒక్కగానొక్క మనవడు. ఎవురింటోనో పనిసేత్తాడు. తిండిపెట్టి నెలకి నాలుగొందలిత్తారు. గొడ్డు శాకిరీ చేయిత్తారు. ఇక నేనేకదమ్మా కోడలమ్మకి బరువు ఏపనీ సేయలేనని. పేణం వున్నంతవరకు ఆకలిదప్పులు తప్పవుకదా తల్లీ. నాకూ పనిచేసే ఓపికాలేదు. ఏదో ఇలాగే నీలాటమ్మ దయ తలుత్తాది లేకపోతే పస్తే. మనవడికి నేనంటే అభిమానమే. ఏడన్నా కాపిస్తే ఆడు తినేదాంటో ''తాతా తిను'' అని నాకూ పెడతాడు. సూత్తే ఆయమ్మ ఊరుకోదు. ఏదో అడుక్కునేవంకతో మనవడ్ని సూత్తాను. ఈ అవినీతి మాయా పెపంచకంలో ఇంకా ఎన్నాళ్ళుండాలో... ఆ బగమంతుడు ఎప్పుడు దయతలుత్తాడో... ఎల్లొత్తానమ్మా.'' అంటూ భారంగా



అడుగులేసుకుంటూ వెళిపోయాడు ఆ ముష్టివాడు.

సుగుణకి ఆశ్చర్యంతోపాటు చాలా బాధ కలిగింది. అతను కోడలు చేసిన పనికి. ఆడపిల్ల అనగానే అంత బరువా? ఆ తల్లీ ఒక ఆడదికాదా? ఆమెకన్న తల్లీ ఒక ఆడదేకదా. ఆమె తల్లే ఇలా చేసుంటే ఈ... ఆడపిల్లలంటూ పోగొట్టుకున్న ఈ తల్లికీ ఈ ప్రపంచంలో స్థానం వుండేదా? ఈ స్కానింగులు ఆఖరికి ఈవిధంగా ఉపయోగపడుతున్నాయా? దేశం అభివృద్ధి చెందుతోందా? లేక అభివృద్ధి పేరుతో తప్పుడుదార్లు పట్టి ఇంకా... ఇంకా... అతి హేయంగా అట్టడుక్కి దిగజారిపోతోందా?


మనిషికున్న అమోఘమైన మేధస్సుతో కనిపెట్టిన కొత్త కొత్త వైద్య పరికరాల్ని వైద్యులు అవసరం వున్నా లేకున్నా ఆ పరికరాలు ప్రయోగించి విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. స్కానింగ్ తీయాలంటూ పేద ప్రజలవద్ద కూడా ఎక్కువ డబ్బు వసూలు చేయటమేకాక పుట్టబోయేది ఆడబిడ్డని తెలిసి నిర్దయగా వైద్యులే పుట్టకుండా ఆ స్త్రీ శిశువుల్ని చంపేస్తున్నారు. నిర్లక్ష్యవైఖరి, ధనదాహంతో బాధ్యతారహితంగా చేసే వైద్యానికి అది వైద్యులు ఇచ్చే తప్పుడు రిపోర్టు. అది తెలిసేసరికే ఆ ఇల్లాలిని ఆడపిల్లలను కంటోందని భర్తగారు, అత్తమామలు ఆమె పీక నులిమో, కిరసనాయిలు పోసో అతి దారుణంగా చంపేస్తారు.

వైద్యశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా వైద్యులు వారి తెలివితేటల్ని సక్రమ మార్గంలో పెట్టక ఆధునిక శాస్త్ర పరికరాల పేరుతో ఎక్కువ మొత్తంలో డబ్బు వసూలు చేయటమేకాక రోగం తగ్గించడం మాటటుంచి వారి ప్రాణాలు తీస్తున్నారు. ఇదేనా మనం సాధించిన అభివృద్ధి? ఎంతో బాధతో, ఆవేదనతో మనసులోని ఆలోచనల్ని అడుక్కినెట్టేసి మనసుని బజ్జోమని జోకొట్టి శాంత వదనంతో సుగుణ వెనుదిరిగి లోపలికెళ్ళబోతుండగా వినిపించింది.

మరల.. ''అమ్మా...'' అంటూ....

సుగుణ విసుగ్గా ''ఇప్పుడే వేశా అలా పో అబ్బాయ్'' అంది. మరల సందేహమొచ్చి వెనక్కి తిరిగి చూసింది. ఇందాకటినించి మధ్య మధ్య అసభ్యకరమైన సినిమా పాటల రొదలో మంచివాడు, మనవాడు యువకుడు... అమ్మా.. అక్కా.. అయ్యా... అన్నా... అంటూ ఆప్యాయతతో ఒలికే పిలుపులతో మైకులో ఒకటే పోరుపెడుతూ ఓటు వేయమని అడిగే మూడవవార్డు కౌన్సిలర్‌గా పోటీ చేయుచున్న డబ్బారేకుల సుబ్బారాయుడు, ఇంకా వెనకాల మందీ మార్బలం... ఒక్కసారి తెల్లబోయింది ఆయన్ని చూసి సుగుణ. నాలిక్కరుచుకుని ఆయన చూసిన ఒకరకమైన చూపుకి గిరుక్కున తిరిగి లోపలికెళ్ళింది.

సుబ్బారాయుడుగారు ఈ అనుకోని సంఘటనకి కసిగా వుండు నీ అంతు చూస్తా అన్నట్టు వికృతంగా ఓ నవ్వు నవ్వి కాలుతున్న చుట్ట కాలి కింద వేసి నలిపేశారు. ఆయన గుండె గంత మొహం కొమ్ము చెంబులా తయారై అవమాన భారంతో వెళిపోదామనుకుంటుండగా పక్కన ఆయన బావమరిది పరిస్థితి గ్రహించి చెవులో చిన్నగా అన్నాడు ఇదిగో బావా! ఇలాటపుడు బేషజాలెట్టుకోమాక. ఈ ఇంటో మాట్టారు, మాట్టారుతల్లి, యిడో అప్పగారు, మొగుడొదిలేసిన కూతురు, ఆయన భార్య, ముగ్గురు కొడుకులు... ఇలా అందర్నీ లెక్కేత్తే ఎంతలేదన్నా పదేనోట్లదాకా వుంటాయి. ఆ పదేనోట్లూ తక్కువయినా నువు వోడినట్లేకదా. ఇలాటప్పుడు మనం కక్షలు పెట్టుకోరాదు. ఏదో ఆ పిల్ల పొరబాటు పడుంటదిలే. పదలోనికి అంటూ హితబోధ చేశాడు.



''ఆ... నమస్కారం మట్టారూ! బాగుండారా? మీ ఆరోగ్యం బాగుంటోందా?'' అంటూ లోపలికొచ్చాడు. పిల్లలకి ట్యూషన్ పూర్తిచేసి ఇక స్కూలుకి తయారవడానికి లోపలికెళ్ళబోతూ రామూర్తి మాష్టారు వెనక్కి తిరిగి చూసి ''ఆ! సుబ్బారాయుడుగారా! రండి రండి వూరకరారు మీలాంటివారు. ఎన్నికల్లో నిలబడ్డట్టున్నారే. కాసేపు కూచోండి అలిసిపోయినట్టున్నారు. అమ్మాయ్! కాఫీ తీసుకురా'' అంటూ లోపలికి కేకేసి కుర్చీ చూపించారు. అందర్నీ ఆదరణగా మాట్లాడి మర్యాద చేయ్యడం ఆయన సంస్కారం.

''అమ్మో! కూసుంటే ఎట్టాగండీ. మీకు తెలవందేముంది? ఈవార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నాను. మీ బాగోగులన్నీ నేనే తప్పక చేస్తాను. తమరి ఓటు, అమ్మగారి ఓటు, అమ్మాయిల ఓటు, అబ్బాయిల ఓటు మీ ఇంటో మీ అందరి పవిత్తరమైన ఓటు మరి... నాకే వేయించమని మనవి చేసుకుంటున్నాను. తమరే తప్పకుండా నన్ను గెలిపించాలి మరి. అమ్మగారుండారా? ఓపాలి దణ్ణమెట్టుకెడదావని...''



## అయ్యగోరు

''ఎంటమ్మగోరు రాత్రిమాల అయ్యగోరు మీరు గట్లు దూరం దూరం పడుకుంటున్నారేంటి'' అంది మనిమనిషి!

''అయ్యగారికి ఆరోగ్యం బాలేదట అయినా ఈ విషయాలన్నీ నీకెందుకే పనిచూసుకో వెళ్ళు...!''

''అదికాదమ్మ అయ్యగోరు నా దగ్గర గట్లేమి చెప్పలే దమ్మ!!'' అంటు నోరు జారింది పనిమనిషి.

- మహమ్మద్ అన్వర్‌పాషా (నాగర్‌కర్నూలు)

## తెలుసు

బృందావనం పార్కులో ఎదురుచూస్తున్న శోభ మోహన్ దగ్గరకు వచ్చి ''నీవు తండ్రివి కాబోతు న్నావు'' అంటూ అతడి ఒళ్ళో వాలిపోయింది.

''నాకు ఆ సంగతి నిన్ననే తెలుసు'' చెప్పాడు మోహన్ నవ్వుతూ.

''అరే! చాల విచిత్రంగా ఉందే. నీకెలా తెలుసు'' ఆశ్చర్యంపడుతూ అంది శోభ

''డాక్టర్ దగ్గర టెస్టు చేయించుకొచ్చిన మా ఆవిడ చెప్పింది'' చెప్పాడు మోహన్.

-పి. శేషంశెట్టి (నంద్యాల)

## గాడిద

''ఏమేవ్ కాంతం... వీధిలో నిలబడిన గాడిదను చూసి మన బుజ్జిగాడు దాన్నెక్కాలని పేచీ పెడుతు న్నాడు...'' అన్నాడు రామానుజం.

''అమ్మోవాడు ఏడుపు ప్రారంభిస్తే వదలడం డోయ్. మీరు కొంచెంసేపు వీపుమీద ఎక్కించు కోండి.'' అనునయంగా అంది భర్తతో కాంతం.

- 'భువన' (గుంటూరు)

ఇంతలోనే మాష్టారి ఎనిమిది నెలల మనవడు పాకుతూ వచ్చి గడపదాటలేక పడ్డాడు. ఏడుస్తున్న ఆ పిల్లవాడ్ని గమ్మున సుబ్బారాయుడుగారు ఎత్తుకుని ముద్దులాడి ముక్కు తుడిచి చాక్లెట్ తినిపించి ''అమ్మా! పిల్లాడు జాగర త్తమ్మా. ఈ టైములోనే పడిపోకుండా సరిగా చూసుకోవాలి'' అంటూ నీతివాక్యాలు కురిపించి తల్లిచేతికిచ్చాడు.

''ఆ... అమ్మగారుండారా? ఓపాలి దణ్ణవెట్టుకుని ఆమె ఆశీరవాదం తీసుకుందామని...'' అంటుండగా ''ఏరా! అబ్బాయ్! స్కూలికి టైమవుతోంది భోజనం వడ్డిస్తా రా'' అంటూ మాష్టారి తల్లి వచ్చింది.

''అమ్మా! దండాలమ్మా! బాగుండారా? మీ ఆశీశులకో సమే వచ్చానమ్మా. తప్పకుండా మీ పవిత్తరమైన ఓటుము ద్రను మా 'ఊసరవిల్లి' గుర్తుకే వేసి గెలిపించాల'' అంటూ కాళ్ళకి పాదాభివందనం చేశాడు.

''ఎందుకు నాయనా నాకు దణ్ణాలు పెద్దదాన్ని రేపో మాపో అన్నట్లున్నాను. అంతా బాగున్నారా నాయనా? మీనాన్న వీరాసామి కదూ ఎంతమంచివాడు.''

''కాదమ్మా వీరాసామి మా పెదనాన్న... మా నాన్న పెంచ లయ్య.''

''అవునుకదూ జ్ఞాపకం వచ్చింది. పెంచలయ్య కొడు కువా?'' అంటూ ఇంకా ఏదో అడగబోతుండగా అమ్మా! నాకు స్నానానికి నీళ్ళు పెట్టు స్కూలుకి టైమవుతోంది నేవె ళ్ళాలి.'' అంటూ తల్లి ఇంకా ఏం మాట్లాడుతుందోనని మధ్యలో తుంచేశారు రామ్మూర్తి మాష్టారు.


''ఆ! మరి నే ఎల్లొత్తానమ్మా. తప్పకుండా మీపవిత్తరమైన ఓటు నాకే వేయండమ్మా. ఆరోజు రిక్షా అంపిస్తాను. మీరు నడవలేరు. మాట్టారూ! ఎల్లొత్తామరి'' అంటూ ఇంకా అందర్నీ ఓటు వేయమని అతి వినయంగా అడిగి మళ్ళీ మళ్ళీ అందరికి నమస్కారాలు పెట్టి వెళ్ళిపోయాడు సుబ్బా రాయుడుగారు.

''ఏరా! అబ్బాయ్! వీడి పెదనాన్న వీరాసామేగా మనింటో పాలేరుతనం చేసేవాడు. అతని తమ్ముడు పెంచ లయ్య ఎప్పుడన్నా వస్తుండేవాడు. వాడితోపాటు ఇదిగో ఈ సుబ్బడూ వస్తుండేవాడు. వీడి పేరు సుబ్బయ్య. అందరం సుబ్బడూ అని పిలిచేవాళ్ళం గుర్తులేదూ. ఇప్పుడు ఘరా నాగా సుబ్బారాయుడని పేరు మార్చుకున్నాడేమోలే. అప్పు డెంత ఓ పన్నెండేళ్ళుంటాయేమో. మొహానింత మచ్చవుం డేది. నుదుటిమీద ఆ మచ్చనిబట్టే గమ్మున గుర్తుకొచ్చింది వాడే వీడని. ఇక వీడొస్తే ఏడిపించుకు తినేసేవా డనుకో ఏపనీ చేయ కుండా. ఓ చింకి లాగూ ఓటి వేసుకొ స్తుండేవాడు. ఓసారి ఏమైందంటే... గుర్తు లేదూ నీకు? ఆరోజు శ్రావణ శుక్రవారం మూడుపేటల చంద్ర హారం బీరువాలోంచి తీసి అప్పుడే అక్కడ పెట్టాను. బీరువా తలుపు తాళం వేస్తూ వంట ఇంట్లో ఏదో చప్పుడైతే గమ్మున లోపలికెళ్ళాను. పిల్లి పాలన్నీ ఒంపే సింది. ఆ పాలన్నీ తుడిచి శుభ్రంచేసి గదిలోకొచ్చి చూసేస రికి గొలుసులేదు. అప్పుడే ఈ సుబ్బిగాడు బైటికి పరిగె త్తడం నాకంటబడింది. ఖచ్చితంగా గొలుసు వాడే తీశాడని అర్ధమయింది. ఎందుకంటే ఆ టైములో ఇంట్లో ఎవరూ లేరు. తరవాత వాళ్ళ పెదనాన్న వచ్చాక వీడు చేసిన పని చెప్పాను. ఖచ్చితంగా ఆ గొలుసు వాడే తీశాడు. ఏమైనా సరే ఆ గొలుసు తీసుకురా లేకపోతే పోలీసు రిపోర్టిస్తా అని బాగా గదమాయించాను. పాపం వాళ్ళ పెదనాన్న మంచి వాడు కాబట్టి వాడ్ని బాగా తిట్టి, కొట్టి ఆ గొలుసు తెచ్చాడు. ఆవెధవే వీడు. గుర్తుపట్టలా? అప్పుడు పాతింటో వుండే వాళ్ళంగా. తెలిస్తేరాడు. పోనీ ఏదైతేనేం అవినీతి సంపాదనా పరుడై ఇప్పుడు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నాడన్న మాట. ఇలాంటివాళ్ళు మంత్రులవబట్టే దేశం ఇలా తగలడు తోంది. పాపం! అర్ధం తెలియదల్లేవుంది. ఎన్నికల గుర్తు కూడా సరిగానే ఎంచుకున్నాడు 'ఊసరవిల్లి' అని.'' అన్నది మాష్టారి తల్లి.

''అబ్బ! వూరుకో అమ్మా!'' అతనెదురుగుండా అవన్నీ వాగకూడదు. కక్ష కడతాడు.''

మాష్టారి రెండో అబ్బాయి ఇదంతా గదిలోంచి గమని స్తూనే వున్నాడు. ఆ సుబ్బారాయుడు రావడం... సుగుణ వైపు క్రూరంగా చూడడం.

సుగుణ మనసేం బాగాలేదు. సాధారణంగా ఎవర్నీ నొప్పించడంగాని, పల్లెత్తుమాట అనే స్వభావం కాదు తనది. పాపమా ముసలతను గుప్పెడన్నం కోసం వస్తే అత నికి అన్నం పెట్టి రాబోతుంటే... వెంటనే అమ్మా! అని మరో పిలుపు వినబడడంతో ''అలా ఫో అబ్బాయ్ ఇప్పుడే వేశేసా'' అంది. ఏదో మనసు చికాకులోవుండి గమ్మున అలా అనేసింది. ఎంత పొరబాటు జరిగింది! అయినా ఆ ముష్టివాడూ ''అమ్మా! కాసింత అన్నం పెట్టుతల్లీ! అంటూ క్షుద్బాధతో అరుస్తున్నాడు. అన్నం పెట్టేది ఎవరైనా అమ్మతో సమానమే. తల్లిలా ఆదరించావంటారు. మరి ఓట్లకోసం అడుక్కునే ఈసుబ్బారాయుడూ అమ్మా! అనే పిలిచాడే. ఆకలితో బాధపడేవాడికి పట్టెడన్నం పెడితే 'అమ్మా!' అనే పదానికి అర్ధం వుంది. కాని ''అమ్మా! నాకు ఓటె య్యమ్మా'' అని ఓటు అడుక్కునేవాడికి ఓటు వేస్తే 'అమ్మా' అనే పదానికి అర్ధం వుంటుందా? అందులో స్వార్ధం వుంది. 'అమ్మ' అనే పవిత్రమైన పదాన్ని ఎవరి అప సరాలకి తగినట్టు వాళ్ళు వాళ్ళ స్వార్ధం కోసం వాడుకుంటు న్నారు. ఇందులో ఎవరు ముష్టివాడు? ఒకరు గుప్పెడన్నం కోసం కడుపు నింపుకుందుకు వస్తారు. అన్నం పెట్టగానే చల్లగా నూరేళ్ళు వర్ధిల్లమ్మా అని దీవించి మరీ వెడతారు. మరి ఈ ఘరానా (ఓట్లు) ముష్టివాడు అలాకాదే. ఇంట్లో బుల్లి పిల్లల దగ్గర్నించి, ముసలివాళ్ళదాకా వంగి వంగి మస్కాతో కూడిన నమస్కారాలు పెడుతూ ''అమ్మా! మీ పవి త్రమైన ఓటు నాకే వేసి గెలిపించమని'' అడుగుతాడు. మరి ఈ నాయకుడు వచ్చేది కడుపునింపుకోడం కోసంకాదే. ప్రజల సొమ్ము దోచుకుని బీరువాలు నింపుకోడం కోసం. అమ్మా! అని, అక్కా, అయ్యా, చెల్లీ అంటూ ఆప్యాయతతో



కూడిన పిలుపులతో నోటికొచ్చిన వాగ్దానాలన్నీ చేసి ఓటు అడుక్కుంటాడు. పోనీ ఓటు వేసినా వాడు చేసే వాగ్దానాల్లో ఒక్కటంటే ఒక్కటన్నా అమలు పరుస్తాడా? నెగ్గగానే ఇన్ని దండలు మెడ కనబడనంతగా మెడలో వేసుకుని దణ్ణాలు పెడుతూ ఊరేగుతాడు. అంతే మళ్ళీ ఎన్నికలప్పుడే కనబ డేది. ఈ అమ్మలకి, అక్కలకీ, చెల్లెళ్ళకీ ఈ భారతదేశ రత్న మాణిక్యాలైన ఈ బంగారు తల్లులకి ఎక్కడన్నా అత్యాచా రాలు జరిగితే మాత్రం ఏ మంత్రులూ పట్టించుకోరేం? ఆ దుర్మార్గులకి కఠిన శిక్షలు విధించరేం?

మనిషి ఆశాజీవి. ఏదో మంచి చేస్తారన్న ఉద్దేశంతోనే ఎవ రికో ఒకరికి ఓటు వేయడం జరుగుతుంది. నిలబడ్డవాళ్ళు ప్రతివాళ్ళూ మంచివాళ్ళే వుండరు. అటువంటప్పుడు మంచివాడ్ని ఎన్నుకోవడం ఎలాగ? ఎక్కడో ఓ మంచివా డున్నా అతను ఏ చిన్న పదవిలోనో వుంటాడు. ఆ ఒక్కడివల్ల దేశం బాగుపడిపోతుందనుకోవడం, వాడు ప్రజలకేమీ చేయ లేదనుకోవడం వుట్టిభ్రమ. లంచాలు గుప్పి మిగతావాళ్ళు పైకివస్తారు. మంచివాడు మరుగున పడిపోతాడు. అంతా సొలెగూడు వ్యవహారం. అసలైన మంచివాడు నేను మంచి వాడ్ని నాకే ఓటు వెయ్యండి మీకన్నీ చేస్తాను అని పదే పదే చెప్పుకోడు. 'నీతి' అన్న పదం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకో వాలి. అల్లావుంటే ఇన్ని గొడవలెందుకు? దేశం రామరా జ్యమే అయ్యేది.

''సుగుణా!'' అంటూ అన్నయ్య పిలుపుతో ఉలిక్కిపడి ఆలోచనలకి కళ్ళెంవేసి పరీక్షలు దగ్గరపడ్డాయన్న సంగతి గుర్తుకొచ్చి పుస్తకం తీస్తూ ''ఏవిటన్నయ్యా'' అంది.

''సుగుణా నీ పరిస్థితి గమనిస్తూనే వున్నాను. నువ్వేమీ ఆలోచించకు పరీక్షలు దగ్గరకొచ్చాయి గట్టిగా చదువు. టెన్తు లోలాగ ఈసారి కూడా స్టేట్‌ఫస్ట్ రావాలి. అనవసరపు ఆలోచ నలతో టైమ్ వేస్టు చెయ్యకు.'' అన్నాడు సుగుణ రెండో అన్నయ్య రఘు.

సుగుణ రాత్రి పగలు కష్టపడి చదువుతోంది. మర్నాడు పట్టుచీరల రెపరెపలతో, ఆర్భాటాల తళుకు బెళుకులతో ఆడవాళ్ళ గుంపు లోపలికొచ్చింది. ఎవరో పెళ్ళి పిలుపుకి వచ్చారనుకుంది సుగుణ. కాని వాళ్ళు వచ్చింది పెళ్ళిపిలుపు కోసం కాదు. 'ఓటు' కోసం పిలుపు. సుబ్బారాయుడుగారి భార్య, కూతుళ్ళు ఇంకా బంధుమిత్ర సపరివారంగా వచ్చి అందరికీ బొట్టుపెట్టి 'ఊసరవిల్లి' గుర్తుకే ఓటు వేయమని మరీ మరీ చెప్పి స్టీలు కుంకుమ భరిణలు పంచిపెట్టారు.

ఎన్నికల హడావిడి బాగా జోరుగా పోటాపోటీగా వుంది. తెల్లవార్లూ ఊరేగింపులు, కొజ్జాల డాన్సులు, సారాయి పోయించడాలు, ఒకళ్ళ మీద ఒకళ్ళు తిట్టుకోవడాలు, కొట్టు కోవడాలు తెల్లవార్లూ నిద్దర్లు లేక, ఎవర్నీ నిద్దర్లుపోనీయక భీభత్సంగా అతి జుగుప్సాకరంగానూ ముగిశాయి ఎన్ని కలు.

సుబ్బారాయుడుగారు ఎన్నికల్లో గెలిచినందున మెడకనబ డకుండా దండల బరువు మోస్తూ అందరికీ నమస్కారాలు పెడుతూ బాంబులు, పటాసుల శబ్దాలతో కిక్కిరిసిన జన సందోహంలో ఆయన పూలతో అలంకరించిన లారీలో ఊరే గుతున్నారు.

• • •

ఎన్నికలు జరిగి ఆరునెలలు కావస్తోంది. సుబ్బారాయు డుగారు గెలిచినా, ఇంకో వెంకట్రావుగాని, మరో రామిరెడ్డి గాని ఎవరు గెలిచినా రోడ్లు వేయిస్తామని, కుళాయిల్లో మురి కినీరు రాకుండా, పురుగులు రాకుండా మంచినీరు వచ్చేలా చేస్తామని (కుళాయిల్లో నీళ్ళు పుష్కలంగా పడాలన్నా ఎన్నికల్లో వాళ్ళని గెలిపించాలన్నమాట) మురికినీరు లేకుండా దోమల్ని అరికడతామని ఇలా అనేక సౌకర్యాలు చేస్తామని వాగ్దానాలు చేసి అమ్మా, అక్కా, అయ్యా అంటూ ఆప్యా యత ఉట్టిపడే పిలుపులతో అందర్నీ ఓట్లు అడుక్కుని నెగ్గిన ఈ నాయకుల వాగ్దానాలూ గాల్లో కలిసిపోయాయి.


అందుకే ఒకసారి మాష్టారితల్లి, ఆయన భార్య సాయంత్రం గుడికి వెళ్ళి వస్తుంటే చీకటిపడి వీధి దీపాలు కూడా లేనందున వర్షంపడి చిత్తడి చిత్తడిగా వున్న రోడ్డుమీద నడిచివస్తూ గోతులో కాలు మడతపడి పడిపోయింది మాష్టారి తల్లి. ఇంక ఆవిడ కాలినెప్పి బాధ నెల్లాళ్ళ వరకూ తగ్గలేదు. సరిగ్గా ఆ గోతులోనే ఎంతోమంది పడుతుంటారు. అక్కడే స్కూటర్ ఏక్సిడెంట్లు జరుగుతుంటాయి. అందరూ పైకి ఏమనకపోయినా మనసులో మాత్రం తిట్టుకుంటారు తామే ఓట్లేసి గెలిపించిన నాయకులను. తరవాత ప్రజలే అక్కడ మట్టివేసి పూడ్చారుకాని మళ్ళీ యధాప్రకారం తయా రైంది. ''అమ్మా! మీరు నడవలేరు'' ఓటువేయడం కోసం రిక్షా పంపిస్తానన్న సుబ్బారాయుడు ఆ గతుకుల రోడ్లమీదే ఎందరో అమ్మలు పడిపోతున్నారన్న సంగతే మర్చిపోయిన ట్టున్నాడు.

రామ్మూర్తి మాష్టారు పరీక్ష పేపర్లు దిద్దడానికి ఏలూరు వెళ్ళారు. ఇంట్లో అందరూ సుగుణ పినతల్లి కూతురు పెళ్ళి కని వెళ్ళారు. ఇంటో సుగుణ, మాష్టారి తల్లి, మేనత్త వున్నారు. సుగుణ అన్న ఏదో ఇంటర్వ్యూకని వెళ్ళాడు. అప్పుడే జరిగింది అర్ధరాత్రి హడావిడిగా గునపాలతో చప్పుళ్ళు. తలుపుతీసి మాష్టారి తల్లి ఏమిటో అని చూస్తే వీళ్ళింటి ఎదర వుండే షావుకారు నాగభూషణం వాళ్ళ ఇంటి ముందు ఎప్పుడూ అలాగే నిలవవుండే మురికినీటిని రామ్మూర్తి మాష్టారింటి ముందుకు వచ్చేలా రోడ్డు బద్దలు కొట్టి అడుగునించి డ్రెనేజి గొట్టాలు పెడుతున్నారు. మాష్టారి తల్లి గట్టిగా గదమాయించి ఏమిటయ్యా ఈ అన్యాయం అని అడగవచ్చేసరికి ఆవిడ మీద గట్టిగా విరుచుకుపడి కొట్టడా నికి కూడా సిద్ధమయారు. అదివరకు మాష్టారింటి ముందు లేని మురికినీరు ఆ గొట్టాలద్వారా గుమ్మం ముందరకి వచ్చి నిలవుండి దుర్గంధపు దుర్వాసనల్ని వ్యాపింప జేసింది.

అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటనని చెప్పటా నికి మర్నాడు తమ వార్డు కౌన్సిలర్ సుబ్బా రాయుడింటికి తన స్నేహితురాలితో వెళ్ళింది సుగుణ.

''సుబ్బారాయుడు గారున్నారా?'' అడి

## రికార్డు దోసకాయ కోత



ఈమధ్య బెంగుళూర్‌లోని రమేష్ బాబు 32సెం.మీ పొడవున్న దోసకాయను 2గంటల్లో 1లక్ష ముక్కలుగా కోశాడు. ఈ ఘన కార్యం వలన తన పేరు తప్పక గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కుతుందని అతను భావిస్తున్నాడు.


## ఉపవాసాల జీవో

ఇండోనేషియా ప్రెసిడెంటు హబీబా ఒక ఫర్మానా జారీ చేశారు. సోమ, గురువారాలు ప్రజలంతా ఉప వాసం చెయ్యాలనేది వారి ఫర్మానా. అలా ఉపవా సాలు చేస్తే సంవత్సరానికి మూడు మిలియన్ల టన్నుల బియ్యం ఆదా అవుతుందని వారు సెలవి చ్చారు. అంతేకాక ఇతర దేశాల్నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకొని, తద్వారా అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చునని వారన్నారు. ఉపవాసాల వల్ల ఆరోగ్యం బాగుపడుతుందనీ, అది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందనీ, మనస్సును ప్రశాంతంగా వుంచుతుందనీ హబీబీ అన్నారు. ఇదేదో మనదే శంలో ప్రవేశపెడితే ఎలా వుంటుంది? మన భోజన ప్రియులు అలా చెయ్యగలరా?

## కొంకణ్! కొంకణ్!

20వ శతాబ్దంలోని అతిపెద్ద రైల్వే ప్రాజెక్టు మనదేశంలోనే ఉన్నది. అది కొంకణ్ రైల్వే లైన్. 760 కి.మీ. పొడవైన ఈ రైల్వేలైను అతి పొడవైనది. ఈ మార్గంలో 169 పెద్దవి, 1670 చిన్నవి అయిన వంతెనలు, 88 టన్నెల్స్ ఉన్నాయి. ఈ టన్నెల్స్‌లో కొన్ని ఒక కిలోమీటరు పొడవైనవి సహితం ఉన్నాయి!

- కొడిమెల



గింది హాల్లో కనిపించిన వ్యక్తిని. తరవాత అతన్ని చూసి అవాక్కయింది. అతనే అప్పలనాయుడు. సుగుణ క్లాసే. పచ్చి రౌడీ. చాలా గొడవచేసి కాలేజీ ఎన్నికల్లో గెలిచాడు కాలేజి ప్రెసిడెంటుగా. ఇంతవరకు అతను సుబ్బారాయుడు కొడుకని తెలీదు సుగుణకి. కనపడ్డ ప్రతి ఆడపిల్లనీ ఏడిపిస్తాడు. ఒకసారి తనమీద చెయ్యి వెయ్యబోతే చెంపదెబ్బ కొట్టింది. కాలేజి ప్రిన్సిపాల్‌కి రిపోర్టిస్తే అతణ్ణి సస్పెండ్ చేశారు. స్టూడెంట్లందరూ సమ్మె చేశారు అతని తరపున. చంపుకోవడాలుదాకా వచ్చాయి గొడవలు. తరవాత అందరి రికమెండేషన్లతో అతడ్ని మళ్ళీ కాలేజీలో చేర్చుకున్నారు. ఇదీ మన సమాజ దుర్వ్యవస్థ.

''ఎవురమ్మా! ఏందిట్టావచ్చారు?'' అంటూ సుబ్బారాయుడిగారి మాటతో ఉలిక్కిపడి చూసింది. తను వచ్చిన విషయం చెప్పింది. సుబ్బారాయుడుగారు ఆమెవైపు క్రూరంగా చూసి ఓ వెకిలినవ్వు నవ్వి కాలుతున్న చుట్టని మరోసారి కాలికిందవేసి నలిపారు.

''ఇదిగో అమ్మాయ్! అడ్డమైనోళ్ళకీ సాయం చేయడానికి మాకిందేం పన్లు లేవనుకుండావా? ఎల్లెమ్మా ఎల్లెళ్ళు. ఇదిగో అబ్బాయ్ ఈపిల్లకి కాసిని బియ్యంవేసంపించు'' అంటూ ఇంకా చాలా నీచంగా మాట్లాడుతుంటే కుక్క మొరుగుతుంటే మాట్లాడి ప్రయోజనంలేదని సుగుణ మారుమాట్లాడకుండా మనసులో బాధని, ఆవేశాన్ని, కోపాన్ని బలవంతాన అణిచిపెట్టుకుని తడబడే కాళ్ళతో ఉబికివచ్చే ఏడుపుని దిగమింగుకుని ఎలాగో ఇంటికి వచ్చిపడింది. సాయంత్రం పూర్ణించి అందరూ వచ్చేరు. జరిగినది తెలుసుకుని ఏమీ చేయలేని అసహాయస్థితికి బాధపడ్డారు. కోర్టులో కేసు వేయాలన్నా డబ్బు ఖర్చేకాక న్యాయం జరక్కపోగా డబ్బు, హోదా పలుకుబడి వున్నవాడి తరపునే అన్యాయంగా తీర్పు చెబుతుంది కోర్టుకూడా. మరింకెప్పుడూ ఎవరికీ ఓటు వేయకూడదని అనుకున్నారు.

ఆ మర్నాడు సుగుణ ఇంటర్ రిజల్టు వచ్చాయి. అందరూ ఎంతో ఆత్రంగా చూసారు. స్టేట్ ఫస్టు వస్తుందనుకున్న సుగుణకి కనీసం ఫస్ట్‌క్లాస్‌లోగాని, సెకండ్ క్లాస్‌లోగాని, ఆర్డినరీగా కూడా పేపర్లో నంబర్‌లేదు. ఏదోపొరబాటు జరిగుంటుందని పత్రికాఫీసుకి ఫోన్‌చేసి కనుక్కుంటే పరీక్ష పోయినట్టుగానే వచ్చింది సమాధానం. సుగుణ పరీక్ష పోయినందుకు ఏడ్చి ఏడ్చి నిర్లిప్తంగా వుండిపోయింది.

సుగుణ అన్న రఘుకి చాలా ఆశ్చర్యమేసింది. ఎంతో బాగా చదివి ఎప్పుడూ మంచి మార్కులతో పాసయ్యి ఇంతవరకు స్కూల్‌ఫస్టు, స్టేట్ ఫస్టు తెచ్చుకున్న సుగుణ పరీక్ష పోవడం.. రఘు చాలా బాధపడ్డాడు.

ఇందులో ఏదో మోసం జరిగుంటుందని రఘు, ఇంకా కొంతమంది స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళాడు. అక్కడే జరిగింది జరగరాని మోసం. కాసులకమ్ముడుపోయి స్టేట్‌రాంక్ రావల్సిన సుగుణ పరీక్ష పేపర్లు సుబ్బారాయుడి కొడుక్కివేసి అతన్ని ఫస్ట్‌క్లాస్‌లో పాస్ చేయించారు. కోర్టులో కేసు వేయాలని ఆలోచించుకుంటూ ఇంటికి వచ్చాడు రఘు. కాని అప్పటికే జరగరాని ఘోరం జరిగిపోయింది. మర్నాడు పేపర్లో పడిన వార్త...

''ఎప్పుడూ మంచిమార్కులతో టెన్తులో స్టేట్‌రాంకు తెచ్చుకున్న తెలివైన అమ్మాయి, సకల సుగుణ గుణాలరాశి అయిన సుగుణ అనే అమ్మాయి ఇంటరు పరీక్షపోయిందని, ఆ అవమానం భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంది.''

కాని జరిగిన అన్యాయం మాత్రం పేపర్లో పడలేదు. పేపరు వారికి తెలియదోమరి, తెలిసీ వేయలేదో ఎవరికీ తెలియదు.

అవినీతి మాత్రమే రాజ్యమేలే ఈదేశంలో ఒక తెలివయిన మంచి అమ్మాయి జీవితం నిష్కారణంగా బలయిపోయింది. ఇంకా ఇలా ఎంతమందో...

కాలగర్భంలో తొమ్మిది సంవత్సరాలు గిర్రున తిరిగిపోయాయి.

• • •

''అమ్మా! అక్కా! అన్నా! అయ్యా! మన నర్సాపురం నియోజకవర్గం ఎమ్.ఎల్.ఏ.గా పోటీ చేయుచున్న శ్రీ డబ్బారేకుల సుబ్బారాయుడుగారికే మీ పవిత్రమైన ఓటు ముద్రను 'మొసలి' గుర్తుకే వేసి గెలిపించ ప్రార్థన.''

''అమ్మా! కాసింత అన్నం పెట్టమ్మా. గుడ్డోణ్ణి...''

''ముస్తఫా... ముస్తఫా... డోంట్ వర్రీ ముస్తఫా.. కాలం నీ నేస్తం ముస్తఫా...''

''అమ్మా! కాసింత అన్నం పెట్టమ్మా గుడ్డోణ్ణి..''

''ఏమర్రా పాపం ఆ ముష్టివాడు ఇందాకట్నించీ అరుస్తున్నాడు కాస్త అన్నం వుంటే వేయండి. లేకపోతే వెళ్ళమనన్నా చెప్పండి. అంతసేపు ఎందుకు నిలబెట్టడం? ఏదో వేస్తారనే ఆశతోనే కదా అంతసేపు నుంచుంటాడు.'' అనే రామ్మూర్తి మాస్టారిల్లు కాదదిప్పుడు. కాసింత అన్నం పెట్టే సుగుణమ్మ తల్లీ లేదు. అక్కడో పెద్ద ఆస్పత్రి వెలిసింది. సుబ్బారాయుడి పెద్దకొడుకు రిజర్వేషన్ కోటాలో డాక్టర్ చదివి ఆ ఇల్లు అమ్మేస్తే అక్కడో పెద్ద ఆస్పత్రి కట్టాడు.

ఒక విద్యార్థి పరీక్షలో కాపీకొడుతుంటే బైటికి పంపించేశారని రామ్మూర్తి మాస్టార్ని కత్తితో పొడిచి చంపేశాడు ఆ భావి భారత విద్యార్థి. ఇంక ఆ కుటుంబం ఎటో వెళిపోయింది.

''అమ్మా! కాసింత అన్నం పెట్టమ్మా! గుడ్డోణ్ణి'' అంటూ అడుక్కునే ఆ ముష్టివాడు ముసలి తాతా కాదు, గుడ్డివాడు అంతకన్నా కాదు. అలా నటిస్తున్నాడు. ఆ ముసలితాత కొడుకే ఇతడు. అతని భార్య పోయింది. అతని కొడుకూ ఇంట్లోంచి తరిమేస్తే అతని తండ్రికి చేసిన అన్యాయానికి ఇప్పుడు ఇతనూ అనుభవిస్తున్నాడు.

రోడ్లమీద జనం... జనం... పోలీసులు లాఠీ ఛార్జీలు... మహిళలపైనే లాఠీ ఛార్జీలు!

మహిళలు అసభ్యకరమైన వాల్‌పోస్టర్లు చింపేసి, అసభ్యకరమైన పాటలుండకూడదని, అసభ్యకరమైన సినిమాలు తీయరాదని నినాదాలు చేస్తూ వెడుతున్నారు. దేశం అన్నిరంగాల్లోనూ అల్లకల్లోలంగానూ, బీభత్సంగాను వుంది.

'పరీక్ష ఫీజు కట్టలేదని అధికార్లు హాల్‌టిక్కట్టు ఇవ్వకపోవడంతో ఇంటరు విద్యార్థి ఆత్మహత్య!'

'లీకయిన పరీక్ష పేపర్లు.'

అధికారుల రూల్సు ఏమిటో? కాసులకమ్ముడుపోయి పరీక్ష పేపర్లు లీక్ అవచ్చా? విద్యార్థి డబ్బు కట్టలేకపోతే పరీక్షకి కూచోనివ్వరా?

'స్త్రీ శిశువుల్ని విదేశాలకు అమ్ముతున్న ముఠా.'

ఒకపక్క స్వర్ణాంధ్రప్రదేశ్ స్థాపించాలని టి.వి.లో రోజూ ఒకటే పోరు. రాబోయే ఎన్నికలకు నాయకులు పడే గ్రహపాట్లు- స్వర్ణాంధ్రప్రదేశ్ అంటే ఏమిటో మరి!

ఓ! భారతదేశమా! నీ అభివృద్ధి ఎంతవరకు వచ్చింది అని ఎవరన్నా ప్రశ్నించుకుంటే అభివృద్ధి సరిఅయిన పంథాలోలేక, కుంటినడక నడుస్తూ ఎక్కడవేసిన గొంగళి అక్కడ వుండడమేకాక ఇంకా... ఇంకా... అడుక్కి.. అట్టడుక్కి దిగజారిపోతోంది ఈ దేశ పరిస్థితి.

ఓ! భారతదేశమా! అన్యాయాలతోను, అక్రమాలతోను అవినీతిగా ఇలాగే... ఇలాగే వుంటావా? బాగుపడే మార్గమే లేదా?

''ఇండియా ఈజ్ మై కంట్రీ. ఆల్ ఇండియన్స్ ఆర్ బ్రదర్స్ అండ్ మై సిస్టర్స్...'' అర్థం తెలిసినా తెలియకపోయినా తెలిసి ఉపయోగం లేదని తెలుసుకున్న గుడ్డిగా మాత్రం చదివేస్తున్నాడు ఒక చిన్న పిల్లవాడు.

''ఆకాశవాణి వార్తలు మీరు వింటున్నారు. నేడు 'స్వాతంత్ర్య దినోత్సవం' దేశమంతటా ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.''

రేడియోలో... అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా పొద్దున్నే వార్తలు.

కాలేజీలోంచి మైకులో వినిపిస్తోంది ఓ విప్లవగీతం.

''ఎటు పోతోందీ దేశం – ఆలోచించు నేస్తం
చుట్టూ చీకటి మదిలో చీకటి వెలిగించూ చిరుదీపం.
విద్యార్థులమని అంటారు – కళాశాలలకు వస్తారు
సమ్మెలు చేస్తూ వుంటారూ – చదువుకు నామం పెడతారు.
ప్రజాసేవకుల మంటారు – ప్రభుత్వ సంస్థలనుంటారు
లంచాలను తెగమేస్తారు – నీతికి గంతలు కడతారు
ప్రజానాయకులమంటారూ – ఎన్నికలెన్నికలంటారూ
ఓట్లకు నోట్లను ఇస్తారు – భ్రష్టులె నాయకులౌతారు
కళారాధకులమంటారూ – ప్రజలను మార్చాలంటారు
ఏమార్చే వాళ్ళవుతారూ – కాసుల కమ్ముడుపోతారు
గంగా యమునలు పారేటి – కర్మ భూమి అని అంటారు
ధర్మో రక్షితి రక్షితః – ఈ సూత్రం తెలియక వున్నారు.''

• • •

దేశం కొంత అభివృద్ధి చెందింది. న్యాయంగా మాత్రం కాదు. డబ్బారేకుల సుబ్బారాయుడుగారు కౌన్సిలర్ హోదానించి మున్సిపల్ ఛైర్మన్‌గాను, తరవాత మంత్రిగాను, ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాకీ పెరిగింది. మరి ఇది ఆయనకి అభివృద్ధేకదా. దేశం ఏమైపోతే ఏం? తరవాత ప్రధానమంత్రి ఆయనే అవచ్చేమో. మంత్రులకేమాత్రం వయోపరిమితి లేదుకాబట్టి ఎనభై సంవత్సరాలొచ్చినా ప్రధానమంత్రి అయే అవకాశాలుంటాయి. అందుకే ఇప్పుడు 'ఎటుపోతోందీ దేశం?' అప్పుడు 'ఎటు పోతుందీ దేశం?' ప్చ్! ఎటుపోతుందో... ఎవరికీ ఏమీ కాని ఈ దేశం...

★